# ప్రజాపాలన

# హైదరాబాద్ ప్లస్

సెప్టెంబర్ 30- 2018

ఆదివారం

పేజీలు:8

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


## నగరానికి చేరుకున్న వీవీప్యాట్‌లు

### విధుల్లో గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్‌కు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా



**హైదరాబాద్ (ప్రజాపాలన):** హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన 5,170 వివిప్యాట్ (ఓటరు వేరిఫేయబుల్ ఆడిట్ ట్రాయల్) మిషన్లు నేడు ఉదయం విక్టరీ ప్లేగ్రౌండ్‌లోని ఇండోర్ స్టేడియానికి చేరుకున్నాయి. ఈ వీవీప్యాట్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఎం.దానకిషోర్ పర్యవేక్షణలో వీవీప్యాట్‌ల తరలింపు జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి దానకిషోర్ మాట్లాడుతూ విక్టోరియా ప్లేగ్రౌండ్‌లో 6,120 బ్యాలెట్ యూనిట్లు, 4,780 కంట్రోల్ యూనిట్‌ల తొలదిశ తనిఖీ ముమ్మరంగా సాగుతోందని, బీఈఎల్‌కు చెందిన ఇంజనీర్ల సంఖ్యను పెంచి ఈ ఈవీఎంల తనిఖీలను వేగవంతం చేసినట్టు చెప్పారు. నేడు వచ్చిన వీవీప్యాట్‌లను కూడా ప్రాథమిక తనిఖీలు నిర్వహించి ఈవీఎంలతో అనుసంధానం చేయనున్నట్టు తెలియజేశారు. అక్టోబర్ 4వ తేదీలోగా ఈవీఎంల తొలిదశ తనిఖీ పూర్తిచేయనున్నట్టు స్పష్టం చేశారు.

లిగుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మ ృతి - రూ. 10లక్షల ఎక్స్‌గ్రేసియాలి

వీవీప్యాట్‌ల తరలింపు సందర్భంగా నేడు ఉదయం మార్గమధ్యలో బందోబస్తులో ఉన్న రిజర్వు పోలీస్ దళ విభాగానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎన్.వెంకటేశ్వర్లు గుండెపోటుతో మరణించారు. నాగ్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనం ద్వారా వస్తున్న వీవీప్యాట్‌లకు సెక్యూరిటి విధుల్లో ఉన్న వెంకటేశ్వర్లకు కోంపల్లి సమీపంలో నేడు ఉదయం గుండెపోటు రావడంతో హుటాహుటిన సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు వెంకటేశ్వర్లు మ ృతిచెందినట్లు ధ ృవీకరించారు. ఎన్నికల విధినిర్వహణలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎన్.వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేసియాను అందజేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి దానకిషోర్ ప్రకటించారు. మరణించిన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆయన స్వగ ృహం ఉప్పల్‌కు వెళ్లి పరామర్శించారు.

## అవార్డు స్ఫూర్తితో మరింత మెరుగైన పౌరసేవలు



**హైదరాబాద్ (ప్రజాపాలన):** కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ జీహెచ్‌ఎంసీకి ప్రకటించిన అవార్డును స్వీకరించిన జోనల్ కమిషనర్ హరిచందన, శ్రీనివాస్‌రెడ్డిలను నేడు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఎం.దానకిషోర్ అభినందించారు. పర్యాటక స్థలాల్లో మెరుగైన పౌర సేవలు అందించినందుకుగాను జాతీయ స్థాయిలో జీహెచ్‌ఎంసీకి ఉత్తమ పర్యాటక అవార్డును కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కె.జె.అల్ఫాన్స్ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ దాసరి హరిచందన, శ్రీనివాస్‌రెడ్డి స్వీకరించారు. తాము స్వీకరించిన అవార్డుతో నేడు కమిషనర్‌తో భేటి అయ్యారు. జీహెచ్‌ఎంసీకి వరుసగా రెండవసారి జాతీయ స్థాయి పర్యాటక శాఖ అవార్డులు లభించడం పట్ల కమిషనర్ దానకిషోర్ అభినందించారు. ఈ అవార్డు స్ఫూర్తితో పర్యాటక ప్రాంతాల్లో మెరుగైన పౌర సేవలను అందించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు.

## నిబంధనలకు విరుద్ధంగా గొర్రెల పంపిణీ

- వైద్యాధికారి అశోక్ ను వెంటనే సస్పెండ్ చేయాలి
- కోట్ల రూపాయలతో అవినీతిపై సిబిఐ ఎంక్వైరీ జరిపించాలి
- జియంపియస్ ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్



6లో

## 50 దేశాలలో బతుకమ్మ పండుగ

హైదరాబాద్ హైటెక్స్ లో వెయ్యి మంది అంధ మహిళలతో ఈసారి బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తామని రాష్ట్ర సాంస్క ృతిక, పర్యాటక శాఖల కార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. 25 దేశాల నుంచి 75 మంది ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేస్తామన్నారు. 50 దేశాలలో బతుకమ్మ పండుగ నిర్వహిస్తామని, విదేశాలలో బతుకమ్మ సంబరాలు ఆటపాటలను ఇప్పటికే ప్రాక్టీస్ చేస్తున్నారని వెల్లడించారు. 55 దేశాల ఫోటో ఎగ్జిబిషన్ ను రవీంద్రభారతిలో ఏర్పాటు చేస్తామన్నారు. బతుకమ్మ ఉత్సవాల కోసం రూ. 20 కోట్ల బడ్జెట్ కేటాయించామని వెంకటేశం ప్రకటించారు. జిల్లాకు 15 లక్షల చొప్పున 31 జిల్లాలకు ఇస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సాంస్క ృతిక శాఖ సంచాలకులు మామిడి హరిక ృష్ణతో కలిసి వెంకటేశం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ లోని శిల్పారామంలో ఫ్లవర్ ఫెస్టివల్ నిర్వహిస్తామని వెంకటేశం తెలిపారు. అన్ని అంగన్ వాడి కేంద్రాల పిల్లలు కోసం బొడ్డెమ్మ పండుగ జరుపుతామన్నారు. అక్టోబర్ 13 నుంచి 18 వరకు తెలంగాణలో బ్రహ్మ కుమారీల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుతామన్నారు. వచ్చే నెల 7,8 తేదీల్లో బొడ్డెమ్మ%ొా% 9 నుంచి 17 వ తేదీల మధ్య




బతుకమ్మ పండుగ నిర్వహిస్తామని వివరించారు. శతాబ్ది రైళ్లలో ప్రయాణం చేసే వారికి బతుకమ్మపై అవగహన కల్పిస్తామన్నారు. బతుకమ్మ సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ సంవత్సరం ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల కుటుంబాలతో బతుకమ్మ ఆడేలా సూచనలు చేస్తామన్నారు.

## బాలయ్య పర్యటనను విజయవంతం చేయండి




మధిర, సెప్టెంబర్ 28 : వచ్చే నెల 1వ తేదీన మధిర నియోజకవర్గంలో బాలయ్య పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. సోమవారం ఉదయం 9గంటలకు బాలకృష్ణ మధిరకు రానున్నారని, మధిర నుండి దెందుకూరు, రాయపట్నం, జిలుగుమాడు అనంతరం బోనకల్ మండలంలో పర్యటించనున్నారని, ఈ కార్యక్రమాన్ని టిడిపి కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బాలయ్యకు స్వాగతం పలకాలని, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించనున్నారని వారు అన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు అయితం వెంకటేశ్వరరావు, మాదల రామారావు, చేకూరి శేఖర్‌బాబు, తాళ్ళూరి హరీష్, గొకర్ల చంద్రం, వాసిరెడ్డి అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెరాస అధికార ప్రతినిధిగా పత్తిపాక వెంకటేష్ - ప్రజాసేవకే అంకితం



వెల్గటూర్ : సెప్టెంబర్ 28 (ప్రజా పాలన): వెల్గటూర్ మండలం రాజక్కపల్లే వాస్తవ్యులు వెల్గటూర్ మండల కేంద్ర ఎం.పి.టి.సి అయినా పత్తిపాక వెంకటేష్, వెల్గటూర్ తె.రా.స పార్టీ అధికార ప్రతినిధిగా నియమించిన తాజా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ కు, ఇందుకు సహకరించిన ఎం.పీ.పీ పొనుగోడటి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈశ్వర్ అన్నా నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోని పార్టీ ఐక్యతకు, కొప్పుల ఈశ్వర్ అన్నకు అధిక మెజార్టీ సాధించడానికి కృషి చేసి రుణం తీర్చుకుంటానని అధికార ప్రతినిధి వెంకటేష్ ప్రకటనలో తెలిపారు.

## ఆ ప్లాట్లను కొనుగోలు చేయవద్దు

**హైదరాబాద్ (ప్రజాపాలన):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవరపల్లిలోని సర్వే నెంబర్ 161, 162లలో, బుద్వేల్ గ్రామంలోని సర్వే నెంబర్లు 514, 515లలో జీహెచ్‌ఎంసీ అనుమతిలేకుండా అక్రమ లేఅవుట్ చేసి ప్లాట్లను విక్రయిస్తున్నందున ఈ ఈ సర్వే నెంబర్లలో ప్లాట్లను ఎవరు కొనుగోలు చేయవద్దని రాజేంద్రనగర్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ హెచ్చరించారు. దుర్గానగర్ రోడ్ పొలాడియం ఫంక్షన్‌హాల్ పక్కనే ఉన్న సర్వే నెంబర్లు 161, 162లపై కె.ధర్మేందర్ అనే వ్యక్తి ఎల్బీనగర్‌లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాజ్యాన్ని దాఖలు చేశారని, బుద్వేల్‌లోని సర్వే నెంబర్లు 514, 515లలో జీహెచ్‌ఎంసీ అనుమతిలేకుండా ప్లాట్లను అక్రమంగా విక్రయిస్తున్నారని ఈ నేపథ్యంలో ఈ సర్వే నెంబర్లలోని ప్లాట్లను కొనుగోలు చేస్తే జీహెచ్‌ఎంసీ ఏవిధమైన బాధ్యత వహించదని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## పరామర్శ



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా బొప్పి మహాలక్ష్మి పై జరిగిన దాడి గురించి మహాలక్ష్మికి భరోసా ఇవ్వడానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గారు ఆమెను పరామర్శించి ఆమెకు భరోసా ఇవ్వడం జరిగింది ఈ విషయం గురించి ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ .మహిళలపై దాడి చేయడం సిగ్గుచేటు అని ఈ విషయంపై ఎస్పీ గారి దృష్టికి తీసుకెళ్లి నిందితులపై చర్యలు తీసుకునే విధంగా పోరాడతానని .కాంగ్రెస్ పార్టీ మహిళలకు నాయకులకు నేను అండగా ఉంటాను అంటూ ఉత్తమ్ పద్మావతి భరోసా ఇచ్చారు.

# భగత్ సింగ్‌కి భారతరత్న అవార్డు ఇవ్వాలి



అచ్చంపేట సెప్టెంబర్ 28(ప్రజాపాలన): భగత్సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వర్దం సైదులు డిమాండ్ చేశారు.మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 111వ జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి బిఎల్ఎఫ్ కన్వీనర్ డా. ఎంఎం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని భగత్సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు యువకులు భగత్సింగ్ అడుగు జాడల్లో నడవాలని వారు అన్నారు భగత్ సింగ్ అతి చిన్న తనంలో ఉరి కొయ్యలను లేకచేయని యువ కిశోరం అన్నారు సామ్రాజ్యవాదానికి పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు మతోన్మాదం ఈ దేశానికి అతి పేద ప్రమాదమన్నారు కేంద్ర ప్రభుత్వం భగత్సింగ్ విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాహిద్ భగత్ సింగ్ కి భారత రత్న అవార్డు ఇవ్వాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక అవలంభిస్తున్నారని వారు విమర్శించారు విద్యలో వివక్ష ఉండటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అందరికీ సమాన నాణ్యమైన విద్య అందినప్పుడే సమాజం అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు కానీ విద్యారంగం కార్పొరేట్ గుప్పిట్లో కేంద్రీకృతమై ఉందని వారు విమర్శించారు సంపన్నులకు నాణ్యమైన విద్య పేదలకు నాసిరకమైన విద్య అయినా అందని ద్రాక్షలాగా మారిందన్నారు భగత్సింగ్ కోరుతున్న సమాజం కొరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బిఎల్ఎఫ్ నాయకులు శివకుమార్ రవి నాయక్ శివ నాయక్ శంకర్ రియాజ్ అమర్ సింగ్ శ్రీను పెద్ది రాజు మల్లయ్య నాగరాజు బాలరాజ్ మోతిరామ్ తదితరులు పాల్గొన్నారు

# బిఎల్ఎఫ్ అభ్యర్థి గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి



మధిర, సెప్టెంబర్ 27 : మధిర నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బిఎల్ఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోట రాంబాబును భారీ మెజార్టీతో గెలిపించాలని, దానికి ప్రతిఒక కార్యకర్త, నాయకులు కృషి చేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన బిఎల్ఎఫ్ నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యఅతిధిగా ఆయన హాజరై మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ రాష్ట్రంలో మాటల గారడీ తప్పా అభివృద్ధి శూన్యమని, చేసిన వాగ్ధానాలన్నింటిని మరచి కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టి వాటి అమలులో బొర్లబొక్కలపడి మే లో జరుగనున్న ఎన్నికల్లో గెలువలేమనే ముందస్తు ఎన్నికలకు హడావుడిగా వెళ్లిందని, రాష్ట్రంలో వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు అందరూ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు కావటంతో ప్రజా సంక్షేమం గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, తెలంగాణ వస్తే రాష్ట్రమొత్తం బంగారు తెలంగాణలోతయారు అవుతుందని చెప్పిన కేసిఆర్ వారి కుటుంబాన్ని బంగారు కుటుంబంలా తీర్చిదిదుకున్నారని, దళితుడ్ని ముఖ్యమంత్రిని చేస్తానని అధికారంలోకి వచ్చాక కేసిఆరే ముఖ్యమంత్రి పీటం ఎక్కారని, దళితులకు మూడెక్కరాల భూమి, నిరుదోగ్యులకు ఉద్యోగాలు, రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు విషయాల్లో పూర్తిగా విఫలం చెంది ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దండుకుని ఆడబ్బుతో రానున్న ఎన్నికల్లో గెలువచ్చేనని కుయుక్తులు పన్నుతున్నారని, సిపిఎం, వైఎస్ఆర్ సిపి ఓట్లతో గెల్చిన ఎంపి పొంగులేటి టిఆర్ఎస్ పార్టీలోకి తన స్వార్ధ ప్రయోజనాల కోసం చేరాడని, అతనితో పాటు వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్‌లోకి తీసుకువచ్చి వారికి టిక్కెట్లు ఇప్పించి గెలిపించాలనే ఆలోచనలతో ఎంపి ఉన్నారని, ఎంపికి ఇంత డబ్బు ఎక్కడ నుండి వచ్చిందో తెలపాలని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవటానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాడని, ఇటువంటి వారిని రానున్న ఎన్నికల్లో ఓడించాలని అదేవిధంగా కూటముల పేరుతో కాంగ్రెస్, టిడిపి అపవిత్రమైన పొత్తును పెట్టుకుని ఎన్నికల్లో గెలుపొందాలనే ఆలోచనతో ప్రజల వద్దకు రానున్నారని, వీటన్నంటిన వ్యతిరేకించి రానున్న ఎన్నికల్లో బిఎల్ఎఫ్ అభ్యర్థి కోట రాంబాబును భారీ మెజార్టీతో గెలుపొందేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. బిఎల్ఎఫ్ అభ్యర్థి గెలుపుతోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని, బడుగు బలహీనవర్గాలకు చెందిన పార్టీ సిద్ధాంతాలతో మమేకమై దళిత కుటుంబానికి చెందిన డాక్టర్ రాంబాబు రాజకీయాల్లోకి రాకుండా ప్రజా సేవ చేస్తూ ప్రతిఒక్కరి మన్ననలను పొందాడని, అటువంటి వారిని గెలిపించుకోవటం ద్వారా నియోజకవర్గంలో అభివృద్ధిని సాధించుకోవచ్చునని, కోట రాంబాబుకు అందరూ సహకరిస్తూ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మధిరలో బిఎల్ఎఫ్ నూతన కార్యాలయాన్ని తమ్మినేని వీరభద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, బిఎల్ఎఫ్ మధిర అభ్యర్థి డాక్టర్ కోట రాంబాబు, బండి రమేష్, బండి పద్మ, సామినేని రామారావు, మాచర్ల భారతి, బంకా మల్లయ్య, డి.డేవిడ్, కట్టా గాంధీ, పాపినేని రామనర్సయ్య, మందా సైదులు, ఎస్.నాగేశ్వరరావు, మండవ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ టీంకు డ్రెస్‌ల ప్రధానం



సెప్టెంబర్28మహబూబాబాద్ మరిపెడ(ప్రజా పాలన)/:ఎల్లంపేట జెడ్పిఎస్ఎస్ స్కూల్ తరుపున నర్సింలపేట లో జరిగిన అండర్14 కోకో,కబడ్డీ సెలక్షన్స్ లో డోర్నకల్ జోన్ తరుపున సెలక్ట్ ఆయి కూరవి లో30న జరిగే జిల్లా స్థాయిలో పాల్గనే విద్యార్థులకు మరియు కబడ్డీ టీం కు, స్కూల్ కి వచ్చి డ్రెస్ లు ప్రదానం చేసి,ప్రతి విద్యార్థి గేమ్స్ లో రాణించి దేశానికి,రాష్టానికి,జిల్లాకి ,మన ఊరికి పెరుతీసుకురావలని అలాగే చదువులో రాణించి ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థాయిలో వెదగాలని కోరుకున్న డోర్నకల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు డియస్ రవిచంద్ర,స్కూల్ ప్రదానోపద్యాయులు కె వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయుల బృదం,కోచ్ లు భద్రయ్య,సురేష్,సాయిరాం లు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో గ్రామీణ వైద్యులు

- ప్రభుత్వం గుర్తింపు కరువు
- అర్హులు అయిన వారికి ఏహేచ్‌సిలో ఉద్యోగాలు ఇవ్వాలి
- గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు జయశంకర్ గౌడ్



మొగుళ్లపల్లి / ప్రజాపాలన : గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు ప్రజాసేవలో పాటుపడుతున్నారు. ఉదయం లేచిన మొదలు రాత్రి పడుకునే వరకు ఎవరు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధమిక చికిత్స అందించి వారి ప్రాణాలు కాపాడుతున్నారు. అయిన ప్రభుత్వం మమ్మల్ని గుర్తించడం లేదని అంటున్నారు.

మండల పరిధిలో 20 గ్రామాల్లో 80 మంది ఆర్ఎంపీలు ,పీఎం పిలు ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జులై, ఆగస్ట్ నెలల్లో నిరంతరం ప్రజలను అప్రమత్తంగా ఉంచడం తో పాటు వారు అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్య సలహాలు అందిస్తూ ఉంటారు.

సేవే పరమావధి.

ఆర్ఎంపిలు సేవే పరమావధిగా పని చేస్తున్నారు. కుటుంబ పోషణ భారంగా ఉన్న కూడా ప్రజలకు సేవ చేస్తూ గ్రామాల్లో పనిచేస్తున్నారు. ప్రజలు ఇచ్చే కొద్ధో గొప్పో డబ్బులను తీసుకుంటూ వైద్యం చేస్తున్నారు. అందులో కొంత మంది పేదవారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఎందుకంటే వారికి డబ్బులు ఇచ్చే స్థోమత లేకున్నా వారికి వైద్యం చేస్తున్నారు ఒక సామాజిక బాధ్యత కింద.

ఆర్ఎంపిలను ప్రభుత్వం గుర్తించాలి.

మండల అధ్యక్షుడు జయశంకర్ గౌడ్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపిలను గుర్తించాలి గతంలో ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి ఆదుకుంటాం అన్నది కానీ హామీ ఇచ్చారే కానీ అటువంటి దిశగా చర్యలు చేపట్టలేదు .ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని అదే విధంగా గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇప్పించి 108,104, వాహనాల్లో మరియు స్థానిక పి. హెచ్. సి లలో అవకాశాలు కలిపించాలి. అలాగే మాకు నెలకు ఐదు వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలి.

## సోషల్ మీడియా వాడే యువతను హెచ్చరించిన మానుకోట జిల్లా ఎస్పీ కోటి రెడ్డి

### రెచ్చగొట్టే పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్‌పై కూడా చర్యలు తప్పవు



మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29 (ప్రజా పాలన): వాట్స్ ఆప్, ఫేస్ బుక్ వాడే యువతకు తెలియజేయునది ఏమనగా రాబోవు ఎన్నికల ద ృశ్య చాలామంది యువకులు ఒకరిపై ఒకరు రాజకీయ వైరుధ్ధ్యంతో ఫేస్ బుక్ లలో, వాట్స్ ఆప్ లలో పోస్టింగులు పెట్టుకుంటున్నారని. అందులో కొన్ని ఎదుటి వారిని సూటిగా కించపరిచే విధంగా ఉన్నాయని, అంతేగాక సమాజములోని కులాలను, మతాలను,వర్గాలను రెచ్చ గొట్టి, వర్గ వైషమ్యాలు రేకెత్తించే విధంగా ఉన్నాయని, అట్టి పోస్టింగులు పెట్టినవారిని ఇప్పటికే గుర్తించడం జరిగిందని వారిపైన చట్టపరమైన చర్య కూడా తీసుకో బోతున్నామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ యన్. కోటి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కావున ఫేస్ బుక్ మరియు వాట్స్ ఆప్ వాడే ప్రజలు, యువకులు ఇకముందు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టింగులు పెట్టకూడదని తెలియజేశారు. ఇప్పటి నుండి వివాదాస్పద వాట్స్ అప్, ఫేస్ బుక్ పోస్టింగులు ఎవరైనా పెట్టినట్లైతే వారిపైన, అలాగే వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పైన చట్టపరమైన చర్యలు తీసుకో బడునబడునని ఆయన తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ 29-09-2018 నుండి యువకులు, ప్రజలు, ఉపయోగిస్తున్న వివిధ వాట్సాప్ గ్రూప్ లను మరియు ఫేస్ బుక్ లను నిశిత ముగా గమనిస్తున్నది కావున తప్పులు చేసి కేసుల పాలు కావద్దని మహబూబాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు.

## నిరసన ప్రదర్శనల వెనుక

# అసమ్మతివాదుల హస్తం

- త్వరలోనే అన్నీ సర్దుకుంటాయి, వారిని కూడా నా అన్నదమ్ములు, అక్కాచెల్లెల్లుగానే భావిస్తాను
- మానుకోట నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధే నా లక్ష్యం

- మహబూబాబాద్ తాజా మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్





మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29 (ప్రజా పాలన): తన అభ్యర్థిత్వం పై వివిధ గ్రామాలలో మరియు మానుకోట పట్టణంలో తీవ్రమైన నిరసన ప్రదర్శనలు చెలరేగడంపై తాజా మాజీ ఎంఎల్ఏ బానోతు శంకర్ నాయక్ స్పందించారు. తన అభ్యర్థిత్వం పై నిరసనలు తెలుపుతున్న వారు స్వచ్చందంగా చేయట్లేదని, వారి పై పార్టీలో తన స్థానాన్ని ఆశించి భంగపడ్డ అసమ్మతి నేతల హస్తం ఉందని తనకు పక్కా సమాచారం ఉందని. అసమ్మతి నేతల భాధను నేను అర్థం చేసుకోగలనని, వారు ఆశించిన స్థానం వారికి దక్కకపోవడంతో కొంత అసహనానికి లోను కావడం సహజమేనని, త్వరలోనే అసమ్మతితో ఉన్న నాయకులను కలుపుకొని ముందుకు సాగుతామని, వారిని కూడా నా అన్నదమ్ములు, అక్కాచెల్లెల్లుగానే భావిస్తానని, ఈ విషయంలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నేను నడుచుకుంటానని మహబూబాబాద్ మాజీ ఎంఎల్ఏ, టిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి శంకర్ నాయక్ అన్నారు. నియోజకవర్గంలో అయన అభ్యర్థిత్వం పట్ల వివిధ రకాలుగా చెలరేగుతున్న అసమ్మతి జ్వాలల పై వివరణ కోరగా ఆయన పై విధంగా స్పందించారు.

చేయాల్సిన అభివ ృద్ధి ఇంకా మిగిలే ఉంది.. మరోసారి అవకాశం ఇస్తే సంపూర్ణ అభివ ృద్ధి చేసి చూపిస్తా

మానుకోట నియోజకవర్గంలో తాను చేసిన అభివ ృద్ధి పనులు, కేసీఆర్ సంక్షేమ పథకాలే తనను గెలిపించి తీరుతాయని శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ ను జిల్లాగా ప్రకటించడానికి తెరాస ప్రభుత్వ అధిష్టానం వద్ద మానుకోట ప్రజల ఆకాంక్షను గట్టిగా వినిపించి మానుకోట జిల్లా సాధనలో సఫలీక ృతం అయ్యానని, మహబూబాబాద్ పట్టణంలో రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పలు గ్రామాలలో రోడ్లు వేయడం, ఆరోగ్య సంబంధ సమస్యలు ఏవైతే ఆరోగ్య శ్రీ పథకానికి వర్తించవో అలాంటి వ్యాధుల బారిన పడి చికిత్స చేయించుకోవడానికి స్థోమత లేని నిరుపేదలకు, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించడం లాంటి పనులు నేను ఎంఎల్ఏ గా నియోజకవర్గ ప్రజలకు చేసిన ముఖ్యమైన సేవలలో కొన్ని మాత్రమేనని, ఇంకా గిరిజన తండాల అభివ ృద్ధి కోసం, రైతు బంధు చెక్కుల పంపిణీ, రైతులకు సబ్సిడీ ట్రాక్టర్ ల పంపిణీ, మొదలగు సంక్షేమ పథకాల అమలులో నా పాత్రను నియోజకవర్గ ప్రజలు మరిచిపోలేదని అందుకే నేనింత ధ ృడ నిశ్చయంతో నియోజకవర్గంలోని ప్రజల ముందుకు వెళ్లగలుగుతున్నానని ఆయన అన్నారు. ఎంఎల్ఏ గా నేను చేసిన అభివ ృద్ధి పనులు నియోజకవర్గ అభివ ృద్ధిలో నేను అనుకున్న లక్ష్యంలో 25% మాత్రమే నెరవేర్చగలిగానని ఇంకా నేననుకున్న అభివ ృద్ధిలో 75% పనులు సాధించాల్సి ఉందని అందుకోసం నియోజకవర్గ ప్రజలు తనకు మరో అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నానని అన్నారు.

## అమ్మకముందే రైతులకు

# కంటతడి పెట్టిస్తున్న ఉల్లిగడ్డ

### టీజేయెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూర్ నాగేష్



ప్రజా పాలన (సదాశివపేట్) : ఉల్లిగడ్డ పంట పండించకముందే రైతులకు కంట తడిపెట్టిస్తుందని టి జె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు నగేష్ అన్నారు .శనివారం మండలంలోని మెలిగిరిపేట్,సురారం తదితర ప్రాంతాల్లో ఆత్మకూర్ నాగేష్ పర్యటించి ఉల్లి పంట పండిన సర్రిగ్గా ధరలు లేక నాలుగు నెలలుగా నిల్వ చేసిన ఇంకా ధరలు పెరగక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, చాలా నష్టపోతున్నారని, దెబ్బతిని నష్టపోయిన రైతులను కలిసి మాట్లాడటం జరిగింది,ఈ సందర్భంగా ఆత్మకూరు నగేష్ మాట్లాడుతు నిత్య అవసరాలలో ఒక్కటైన ఉల్లిగడ్డకు ధర లేకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు,రైతులకు సరైన ధరలు లేక పోవడంతో దిగులుగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర,పండించిన పంటకు నిల్వ చేసుకోవడానికి గోదాంలు లేక మురికి వాసనతో కంపు కొడుతున్నాయి అని అన్నారు,దేశంలోనే ఎక్కువగా ఉపయోగించే పండించే పంటకే ధర లేకపోతే ఎలా అని ప్రభుత్వన్ని ప్రశ్నించారు,ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం అని చెప్పి వాళ్ళు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఇస్తే అదే రైతులకు సంతోషం అన్నారు,ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూస్తుందని రైతులను ఆదుకోవడంలో విఫలం అయ్యిందని అన్నారు,రైతులు పండించిన పంటకు రైతే ధర నిర్ణయించే పథకం తేవాలని అన్నారు,ప్రభుత్వం వెంటనే ఉల్లిగడ్డ రైతులపై చర్యలు తీసుకొని రైతులకు అండగా నిలవాలని కోరారు,లేకుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వనికి తగిన గుణపాఠం రైతులే చెప్తారని ఆత్మకూర్ నాగేష్ అన్నారు...

ఈ కార్యక్రమంలో జిల్లా యువ జన సమితి కో- కన్వీనర్ విజయ్ భాస్కర్ రెడ్డి,ఎస్సిసెల్ కో-కన్వీనర్ పవన్ కుమార్,మండల కో-ఆర్డినేటర్ మునిపల్లి భీమన్న,ఖాజామైనోద్దీన్,భానుతేజ,వినయ్,తదితరులు పాల్గొన్నారు...

## సమస్య పరిష్కారానికి అధికారులకు కార్పొరేటర్ ఆదేశం



శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్: గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల హుడా కాలనీ లోని కాన్ఫిడో అప్పర్టెమెంట్స్ వాసుల విజ్ఞప్తి మేరకు గచ్చిబౌలి కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పర్యటించడం జరిగింది.అక్కడి సమస్యలపై అరా తీశారు,లైట్స్,రోడ్లు సమస్య పై కార్పొరేటర్ సాయిబాబా దృష్టికి తీసుకురాగా వారికి సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో సమస్యను పరిష్కరించాల్సిదిగ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏరియా కమిటీ సభ్యులు రాజు ముదిరాజ్, హుడా ప్రెసిడెంట్ సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్,నాయకులు రాజేందర్,మధు గిరి,కాలనీ వాసులు దీప్తి,వినేందుర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వానమ్మ నీ జాడేదమ్మ

కంగ్టి ప్రజాపాలన:-తెలంగాణ రాష్టంలో అత్యంత వెనుక బడ్డ ప్రాంతమైన నారాయణఖేడ్ నియోజికవర్గం ఇక్కడ రైతులు పండించే పంటలుదాదాపు గా 80 శాతం పంటలు వర్షం పైన ఆధారపడే పంటలు.వర్షంకురిస్తే గని పంటలు పండని పరిస్థితి నెలకొంటుంది ఖడ్ నియోజక వర్గం రెండు రాష్ట్రాల సరిహద్దుబార్డర్ లో త్రివర్ణ సంగమంగా పిలువబడే కర్ణాటక,మహారాష్ట్ర తెలంగాణ.నారాయణఖేడ్ మానూర్,నాగల్ గిద్ద కంగ్టి ఈ మూడు మండలాలు కర్ణాటక సరిహద్దుకు సమీపంలో ఉన్నాయి,సరిహద్దు ప్రాంతంలో అభివ ృద్ధి కూడాఅంతంత మాత్రమే,రైతులు కష్టపడితే గాని పంటలు చేతికేందావు,ప్రస్తుత వర్షాలు కురవక పోవడం ఎండలు మండుతున్న వెళ్లి పత్తి ,కంది పంటలు ఏందిపోతున్నాయిరైతులు అప్పు చేసి పంట సాగుకు వేల రూపాయలు ఖర్చు పెట్టి రైతులు రెక్కల కష్టం వారికీ ఆశలు ఆ విరైపోతున్నయి.ఎండిన పంటలను చుసి రైతులు కంట నీరు కారుతున్నాయి.రాష్ట ప్రభూత0 రైతులమే పెటుబడి సహామ0 కింది రైతు బందు రైతులకు కొంతైనా ఊరట కల్లి0చ లేదు రైతు బందు ఎ0దార్పణ0 కావడం ఏమీ చైయని స్థితిలో రైతులు పంటలను కాపాడు కోవడం ఎలాగో బోరు బావి ఉన్న రైతులు కూడా ఆందోళనకు గురి అవుతున్నారు భూగర్భ జాలం లో నిరు అడుగ గంటడంతో బోర్గులు కూడా చేతులు లెత్తేఉన్నాయి. వర్షం పైన ఆధారపడిన.రైతులు ఇక నైనావర్షం కురిపించిలనివరుణదేవుడికి వేడుకుంటున్నారు

## నేడే సార్వత్రిక ప్రవేశాలకు చివరి గడువు

కంగ్టి ప్రజాపాలన:-&శీ పది ,ఇంటర్మీడియట్ ప్రవేశాలకు చివర గడువునేటితో ముగుస్తుందిని ,కంగ్టిప్రాథమిక పాటశాల ప్రాదానోపద్యాయుడు కే సంతోష్ తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు తమ పాటశాలల్లోప్రవేశాలు పొందలన్నారు.

## వెంపల్లిలో పౌర హక్కుల దినోత్సవం



మల్లాపూర్: సెప్టెంబర్ 29 (ప్రజాపాలన) మల్లాపూర్ మండలం వెంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎస్సై ప ృద్విధర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని రాజ్యాంగం ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, సమానత్వం కలిగించిందన్నారు.అనంతరం గ్రామంలో పోలింగ్ బూత్ లను పరిశీలించారు.ఇక్కడ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

### ఈవీఎంలు, వీవీప్యాట్‌ల పనితీరుపై

# ముమ్మర చైతన్య కార్యక్రమాలు - దానకిషోర్






**హైదరాబాద్ (ప్రజాపాలన):** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, వీవీప్యాట్‌ల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా పెద్ద ఎత్తున చైతన్య, ప్రచార కార్యక్రమాలను నిర్వహించేందుకు మూడు ప్రత్యేక మొబైల్ వాహనాల ఏర్పాటు, రెండు వార్డులకు ఒక ఈవీఎం ఒక వీవీప్యాట్‌ల కేటాయింపు, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తదితర ప్రచార, చైతన్య కార్యక్రమాన్ని చేపట్టాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఎం.దానకిషోర్ నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లతో రూపొందించిన ప్రత్యేక ప్రచార వాహనాన్ని కమిషనర్ దానకిషోర్ నేడు పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అత్యంత ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఈవీఎంలు, వీవీప్యాట్‌ల పనితీరుపై హైదరాబాద్ నగరవాసుల్లో పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని సికింద్రాబాద్, ఖైరతాబాద్, చార్మినార్ జోన్‌లకు ప్రత్యేకంగా ఈవీఎంలపై అవగాహనకు సంచార ప్రచార వాహనాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. దీంతో పాటు ప్రతి రెండు వార్డులకు ఒక ఈవీఎం, వీవీప్యాట్‌లను ప్రత్యేకంగా కేటాయించి కమ్యునిటీహాళ్లు, పార్కులు, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ఇందుకుగాను ప్రత్యేకంగా వంద ఈవీఎంలు, వీవీప్యాట్‌లు కేటాయించాల్సిందిగా ప్రధాన ఎన్నికల అధికారిని కోరనున్నట్టు దానకిషోర్ తెలిపారు. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లేగ్రౌండ్‌లో ఈవీఎంల తొలిదశ తనిఖీ ముమ్మరంగా సాగుతోందని, మరో మూడు లేదా నాలుగు రోజుల్లో ఈవీఎంల తనిఖీ పూర్తి అయిన అనంతరం వీవీప్యాట్‌లను తనిఖీచేసి ఈవీఎంలకు వీవీప్యాట్‌లను అనుసంధానం చేయనున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి దానకిషోర్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ, నూతన ఓటర్ల నమోదుకు వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని, దాదాపు 300లకు పైగా కంప్యూటర్లను ప్రత్యేకంగా



ఏర్పాటుచేసి ఈ దరఖాస్తుల స్కానింగ్, వివరాలు నమోదు చేస్తున్నామని వివరించారు. నూతన ఓటర్ల నమోదుకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నిబంధనల ప్రకారం వారం రోజుల్లోగా నోటీసులు జారీచేసి తగు విచారణ చేసి అర్హులైనవారిని ఓటరుగా నమోదు చేపట్టనున్నట్టు దానకిషోర్ చెప్పారు. వచ్చే నెల 8వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటించాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని దానకిషోర్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో దివ్యాంగులకు కల్పించే సౌకర్యాలను తెలియజేసేందుకుగాను మూడు ప్రధాన కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా మొబైల్ ప్రచార వాహనాలను అడిషనల్ కమిషనర్లు ముషారఫ్ అలీ, హరిచందన, కెనడి, రవికిరణ్‌లతో కలిసి పరిశీలించారు.

## మూసాపేట్ సర్కిల్‌లో ఆక్రమణలు తొలగింపు



కుకట్ పల్లి :(ప్రజాపాలన)అక్రమ ఆక్రమణలు చేసిఇళ్ల నిర్మాణ దారులు చిరు వ్యాపార దారులకు అద్దెకిచ్చి నిత్య సంపాదన కు అలవాటు పడ్డారు . నిత్యం రద్దీగ ఉండే రోడ్లలో ఇలా చేయటం వల్ల పాద చారులు , ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . మూసాపేట్ సర్కిల్ 23 లో కే పి హెచ్ బి రోడ్ నంబర్ 3 నందు రోడ్ అక్రమ ఆక్రమణలు తొలగించారు . డెప్యూటీ కమిషనర్ అదేశాలు మేరకు , ఏ .సి .పి శ్రీనివాసుదాస్ అధ్వర్యంలో టి పి ఎస్, ఎన్ .సత్యనారాయణ చైన్మెన్ మాణిక్యం జి .హెచ్ .ఎం.సి సిబ్బంది పాల్గొన్నారు . ప్రతి రోడ్డులో ఉన్న అక్రమ అక్రమణలు తొలగిస్తామని తెలిపారు .



మల్లాపూర్ మండలం కొత్త దాంరాజ్ పల్లి గ్రామ కేరళ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు.

## తెలంగాణ జన సమితి పార్టీ ..గూడూరు మండల కో కన్వీనర్‌గా మూడువీరన్న ఎన్నిక



గూడూరు/ ప్రజా పాలన: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల గోవిందా పురం గ్రామానికి చెందిన మూడు వీరన్న ను గూడూరు మండల జన సమితి పార్టీ కో కన్వీనర్గా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు డొలిఅధ్యక్షులు సత్యనారాయణ గారు నియమించడం జరిగినది. పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పని చేస్తూ పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కోదండరాం పార్టీ నిర్మాణాన్ని చేపట్టిన అంశాలను అమరులైన వారి ఆకాంక్షలను ప్రజల ముందుకు తీసుకుపోవడంలో కీలక పాత్ర పోషిస్తాడని ఆశిస్తూ ఎన్నిక చేయడం జరిగినది. మూడు వీరన్నా మాట్లాడుతూ తననియామకానికి సహకరించిన మహబూబాబాద్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి పోరిక అభినందన జిల్లా కోకన్వీనర్ పిల్లి సుధాకర్ ఆరుద్ర పరమాత్మ చారి రామదాసు మాలోత్ వెంకన్న నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీని బలోపేతం చేస్తూతన వంతు కృషి చేస్తానని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా గొర్రెల పంపిణీ

**హైదరాబాద్ (ప్రజాపాలన):**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29 (ప్రజా పాలన):ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా గొర్రెలను పంపిణీ చేసిన పశు వుల డాక్టర్ అశోక్, డిటిపి రాజేష్ రెడ్డిలను, దానికి బాధ్యులైన వారందరినీ వెంటనే సస్పెండ్ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ డిమాండ్ చేశారు, శనివారం రోజు మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలలో ఇరవై గొర్రెలు ఒక గొర్రె పోతు ఇవ్వాలి కానీ వీరు పది పెద్ద గొర్రెలు ఆరు చిన్న పిల్లలు నెల కూడా నిండనివి ఇచ్చారని, పంపిణీ చేసిన అన్ని యూనిట్లలో ఒక్క గొర్రె పోతు కూడా లేకుండా ఉందని గొర్రెపోతులన్నీ ఎక్కడ పోయినవి అని వారు వాపోయారు. ఒక లక్ష పదకొండు వేల రూపాయల స్కీం ఇక్కడికి వచ్చేసరికి వాటి విలువ యాభై వేలు మాత్రమే ఉంటున్నాయి మిగతా డబ్బులన్నీ ఎక్కడకు పోతున్నాయని జిల్లా అధ్యక్షులను ప్రశ్నించారు. మహబూబాబాద్ పట్టణంలో పంపిణీ చేసిన యాభై యూనిట్లలో అంబేద్కర్ నగర్, రెడ్యానాయక్ కాలనీ, రామచంద్రాపురంలో సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరిగింది. ఈ పెద్ద ఎత్తున జరిగిన అవినీతి గురించి జిల్లా అధికారి (%జీణ%) ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, అలాగే రాష్ట్ర డైరెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశారని, నిబంధనలను తుంగలో తొక్కిన వారిపైన తగు చర్యలు తీసుకుని వీరిని సస్పెండ్ చేసి తగిన నష్టపరిహారాన్ని గొల్ల కురుమలకు అందించాలని అందే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని రవీందర్ డిమాండ్ చేశారు. కొన్ని కోట్ల రూపాయలతో అవినీతి జరిగింది కావున ఈ అవినీతికి కారకులైన వారి పైన ఒక కమిటీ వేసి సిబిఐ ఎంక్వైరీ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, కొమ్మనబోయిన యాకయ్య, గుజె రమేష్, బొల్లం శంకర్, మల్లయ్య, కొమ్ము సాయిలు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మరో అరుదైన వ్యాధి గుర్తింపు

- దోమలతో పాటు ఎలుకలతో జ్వరాలు
- జిల్లాలో 'ర్యాట్ ఫీవర్' విజ్రంభణ
- నిన్న రికేట్ సెల్-నేడు ర్యాట్ బైట్ ఫీవర్

### ఎలుకల పట్ల జాగ్రతగా ఉండండి:

### డాక్టర్ డి ఎస్ ఎల్ ఆనంద్ హెచ్చరిక

ఖమ్మం,ప్రజాపాలన: ఖమ్మం జిల్లాపై అరుదైన వైరస్ విష జ్వరాలు ముప్పేట దాడి చేస్తున్నాయి. దోమలు,పందుల వల్లనే కాదు తాజాగా ఎలుకల వల్ల కూడా విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. గత మూడు నెలల నుంచి డెంగ్యూ,మలేరియా,టైపాయిడ్,చికెన్ గన్యా వంటి విష జ్వరాలు జిల్లాను ఉక్కిరి బిక్కిరి చేస్తుండగా తాజాగా అరుదైన కొత్త వైరస్, బ్యాక్టరీయాలు జిల్లాపై పగబట్టాయి. డెంగ్యూ కంటే డెంజర్ వైరస్ వ్యాపిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా జ్వరాల జోన్ గా ప్రసిద్ది కేక్కింది. రెండు లక్షల మందిలో ఒకరిద్దరికి వ్యాపించే అరుదైన వైరస్ ఇప్పుడు తరచుగా కన్పిస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇటివల కాలంలో దాదాపు 20 మందికి అరుదైన కొత్త తరహా బ్యాక్టీరియ వైరస్ సోకినట్లు వైద్యులు గుర్తించారు.విషజ్వరాల వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పది మందికి పైగా మ్రతి చెందగా వేలాది మంది మంచానపడ్డారు.జిల్లాలో ప్రతి ఇంట్లో ఇద్దరుకి మించి జ్వరపీడితులు ఉన్నారు.గ్రామాల్లో ఏ వ్యక్తిని చూసినా,ఈ చిన్న పిల్లలను చూసినా చేతి మణికట్టు పై ఇంక్షన్ వేసే ఐ వి క్యానులా కన్పిస్తుంది .

డెంగ్యూ లాంటి లక్షణాలు కలిగే కొత్త తరహ బ్యాక్టీరియా నుంచి వ్యాపించే " రికేట్ సెల్ " వ్యాధి లక్షణాలు కలిగిన అరుదైన వ్యాధిని ఖమ్మం జిల్లాలో ఇటివల గుర్తించిన విషయం తెలిసిందే. అంతకుముందు 'ఆర్బో వైరస్ ' అనే ఈజిప్ట్ దోమ కారణంగా వచ్చే విషజ్వరాలు జిల్లాను ఆందోళనకు గురి చేస్తుండగా తాజాగా " ర్యాట్ ఫీవర్ " కూడా జిల్లాకు వ్యాపించింది. ఎలుకలు ముట్టిన ఆహారంను గాని, నీళ్ళను గాని సేవించడం వల్ల లేదా ఎలుకల మలం,మూత్రం ,కళేబరాలు వల్ల సంక్రమిస్తుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.హై టెంపరేచర్ తో శరీరంమొత్తం దద్దుర్లతో,చలితో జ్వరాలు వస్తున్నాయని ఎలుకల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు.హై ఫీవర్, చలితో జ్వరం,వంటి నొప్పులు, కాళ్లనొప్పులు ,దద్దుర్లు వంటి లక్షణాలతో వ్యాపించే ఈ వ్యాధిని సకాలంలో గుర్తించకపోతే రోగి ప్రాణాలకే ప్రమాధమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో డయాలసిస్ చేసి ఈ వ్యాధిని గుర్తించకపోతే కిడ్నీ,లీవర్,బ్రేయిన్ మీద ప్రభావం చూపుతందని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ డి ఎస్ ఎల్ ఆనంద్ హెచ్చరిస్తున్నారు. ర్యాట్ ఫీవర్ ను వీల్స్ రోగం గా లేదా " లేప్టో స్పిరియా అని కూడా అంటారని 1896లోనే రాబర్ట్ వీల్ అనే శాస్త్రవేత్త ఈ వ్యాధిని గుర్తించారని అందుకే వీల్స్ డిసీస్ గా పిలుస్తున్నారని డాక్టర్ ఆనంద్ తెలిపారు. ర్యాట్ ఫీవర్ తోపాటు ర్యాట్ బైట్ ఫీవర్ ను కూడా ఖమ్మంలో గుర్తించినట్లు ఆయన చెప్పారు.ప్రతి రెండు లక్షల జనభాలో ఒకరిద్దరికి చాలా అరుదుగా కన్పించే ఈ బ్యాక్టరీయా ఇప్పుడు ఖమ్మం నగరంలో గడిచిన వారం రోజుల వ్యవధిలో నాలుగు కేసులను గుర్తించడం జరిగిందన్నారు. వర్షాలు,వరదల సమయంలో ప్రభల్లే ఈ వ్యాధి ఖమ్మం నగరంలో ఇటివల గుర్తించడం జరిగిందన్నారు. సరైన సమయంలో దీనిని గుర్తిస్తే రోగికి ఎలాంటి ప్రాణహాని ఉండదన్నారు.ఈ వ్యాధిని గుర్తించే టెస్ట్ జిల్లాలో అందుబాటులో లేదని రక్త నమూనాలను సేకరించి హైద్రాబాద్ ల్యాబ్ కు పంపించాల్సి ఉంటుందన్నారు.ఎలుకల పట్ల జగ్రత్తగా ఉండాలని, ఇంట్లోని పరసర ప్రాంతాల్లో ఎలుకలు తీరగకుండా జాగ్రత లు తీసుకోవాలన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గంలో మండల స్థాయి యువజన కమిటీలు



ఖమ్మం, సత్తుపల్లి, ప్రజాపాలన: సత్తుపల్లి నియోజకవర్గ టీ. ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో అధ్యక్షుడు షైక్ ఆయుబ్ పాషా అధ్యక్షత న నియోజకవర్గ మరియు మండల కమిటీలకు అధ్యక్షులను ప్రధాన కార్యదర్సులను మరియు ఉపద్యక్షులని ఎన్నుకోవడం జరిగినది.వేంసూర్ మండల యూత్ అధ్యక్షుడు గా దుబా శ్రీనివాస రెడ్డి గారు,పెనుబల్లి యూత్ అధ్యక్షుడు గా ఆళ్ల రాంబాబు గారు,కల్లూరు యూత్ అధ్యక్షుడిగా సయ్యద్ రవుఫ్ కార్యదర్శిగా రాము,కల్లూరు టౌన్ యూత్ ప్రెసిడెంటగా మేకల తిరుపతిరావు మరియు నియోజకవర్గ కమిటీ లలో నియోజకవర్గ ఉపద్యక్షులుగా కనకం. గౌతమ్,నెల్లూరి రాకేష్,సగ్గుర్తి మురళి కృష్ణ,ప్రధాన కార్యదర్సులుగా కర్నాటి సురేందర్ రెడ్డి,బండి గణేష్ రెడ్డి,ఆర్గనైస్ సెక్రటరీ లు గా పాలకుర్తి రాజు,మిరియాల రవి,,,వీరందరికి అధ్యక్షుడు అయిన షైక్ ఆయుబ్ పాషా నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది..ఈ ఉత్తర్వులు అందజేస్తూ టి.ఆర్.ఎస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ ఎం.ఎల్.ఏ అభ్యర్థి అయిన పిడమర్తి రవిగారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అధ్యక్ష కార్యదర్శి లు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం కార్యదర్శి యాస శ్రీకాంత్,షైక్ హుస్సేన్,షైక్ జిన్ని,శివ,సుభాని,శ్రీకాంత్,షఫీ,తాళ్లూరి సైదులు,జాషువా,రంగారావు,రాజేష్ ,చిన్నా, నాని,షాబాజ్, హఫీజ్,రామకృష్ణ,హాజరత్,ఉపేంద్ర,వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కసరత్తు మొదలు



ఖమ్మం,ప్రజాపాలన: శాసన సభ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. ముసాయిదా ఓటరు జాబితా విడుదలకు కసరత్తు చేస్తూనే.. మరోవైపు జిల్లాలోని ఈవీఎం పరిశీలనతోపాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేసేందుకు అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తోంది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన విధుల్లో నిమగ్నమయ్యారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, ఓటరు జాబితా ముసాయిదా ప్రకటన కోసం అవసరమైన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతుండగా.. రాష్ట్ర శాసన సభ రద్దు కావడం.. ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతుండటంతో ఎన్నికల కమిషన్ ప్రవర్తనా నియమావళిని అమలు చేయాలని అధికారులను ఆదేశించింది.

శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏర్పాట్లన్నీ పూర్తి చేసి సిద్ధంగా ఉండేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ పటిష్ట చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల పనుల తీరుపై ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేస్తున్నారు. ఇప్పటికే కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నారు. వారికి సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సాగుతోంది. ఇది వచ్చే నెల 4వ తేదీ వరకు కొనసాగుతుంది. అదేరోజు ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించనున్నారు. అనంతరం 8వ తేదీన పూర్తిస్థాయి ఓటరు జాబితా ప్రకటించనున్నారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి విచారణ చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు ఇతర పనులను కూడా అధికారులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు.

రాజకీయ పార్టీలతో ఎఫ్ఎల్‌సీ.. త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటికే జిల్లాకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు చేరాయి. వీటిని కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాం లో భద్రపరిచారు. ఇక్కడ పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. గత నాలుగు రోజుల క్రితం జిల్లాకు చేరిన ఈవీ ఎంలు, వీవీ ప్యాట్‌లను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించారు. శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలతో కలిసి కలెక్టర్ ఈవీఎంలను ఫస్ట్ లెవల్ చెకింగ్(ఎఫ్ఎల్‌సీ) చేశారు. ఈ సందర్భంగా పార్టీల నాయకులకు ఈవీఎంల పనితీరుపై ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఎన్నికల సమయంలో ఈవీఎంల పనితీరు గురించి వివరించారు. అలాగే తమ ఓటు ఎవరికి వేశామనే విషయా న్ని తెలుసుకునేందుకు వీవీ ప్యాట్‌లు కూడా ఉంటాయ ని పార్టీల నాయకులకు వివరించారు. కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ స్వయంగా గోదాం వద్దకు వచ్చి ఈవీఎంలను పరిశీలించారు. అలాగే జాయింట్ కలెక్టర్ మస్రత్ ఖానమ్ ఆయేషా అక్కడే ఉండి.. ఈవీఎంలు, వీవీ ప్యాట్ వద్ద అధికారులు చేస్తున్న పనిని పరిశీలిస్తున్నారు.

అమలులోకి నియమావళి.. జిల్లాలో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది. దీనిని తూచ తప్పకుండా అధికారులు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో వివిధ పార్టీల నాయకులు ప్రచారం కోసం ఏర్పాటు చేసిన బోర్డులు, ఫ్లెక్సీలను అధికార యంత్రాంగం తొలగిస్తోంది. తాజాగా ఖమ్మం నగరం, కొణిజర్ల, వైరా, ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులను తొలగించారు. ఎన్నికల నియమావళిని ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇప్పటికే హెచ్చరించారు.

సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత అమలులోకి వచ్చే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఇప్పటి నుంచే అమలు చేసేందుకు జిల్లా అధికారులు దృష్టి సారించారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం ముతాపురం, ముజ్జుగూడెం గ్రామాల్లో పర్యటించి.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాల్సి ఉంది. అయితే రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రావడంతో మంత్రి పర్యటన రద్దుఅయింది

దీంతో ఆయా అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పుడు ప్రారంభిస్తారన్న అంశం చర్చనీయాంశంగా మారింది. ఇదే రీతిన జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని.. నియమావళికి అనుగుణంగా వ్యవహరించని వారికి సంబంధించి తక్షణమే సమాచారం అందించాలని నియోజకవర్గ, మండలస్థాయి అధికారులకు జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ కార్యవర్గ సభ్యునిగా అనిపి రెడ్డి భీష్మ రెడ్డి ఎన్నుకోవడం జరిగింది



దామరచర్ల మండల కేంద్రంనకు చెందిన అని పి రెడ్డి భీష్మ రెడ్డిని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నిక జిల్లా అధ్యక్షులు నూకల నరసింహారెడ్డిగారు నియమించడం జరిగింది ఈ నియామక పత్రాన్ని మండల అధ్యక్షులు బా రెడ్డి సైదిరెడ్డి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా భీష్మ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రఫీ ఉప అధ్యక్షుడిగా కె నాగేంద్ర చారి





తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన): ఉమ్మడి వరంగల్ ఫోటోగ్రఫీ ఉపాధ్యక్షులుగా కల్లూరి నాగేంద్ర చారి, జాయింట్ సెక్రటరీగా దేవరకొండ క ృష్ణ ప్రసాద్ లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు లింగమూర్తి ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లింగ మూర్తి మాట్లాడుతూ తొర్రూర్ డివిజన్ కేంద్రంలో హరి స్టూడియో ప్రసాద్స్ స్టూడియో ప్రొప్రైటర్ లుగా ఉన్న వీరిరువురు ఫోటోగ్రఫీలో చేసిన సేవలకు ఈ పదవుల లో నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం నాగేంద్ర చారి క్రిష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లింగమూర్తి, సునీల్ ,కార్యవర్గ సభ్యులు దయాకర్, తొర్రూర్ మండల ఫోటోగ్రాఫర్స్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## నాణ్యతలేని గ్రామ పంచాయతీ భవనం



మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గల నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం చేసిన రెండు నెలలకె గోడలు పగిలి బీట్లు వారాయి సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత లోపం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది నాణ్యతలేని భవనంగా మిగిలిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని భవనాన్ని అన్ని విధాలుగా బాగు చేయాలని డిమాండ్ చేశారు.

## జెఎసి జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



ఈ రోజు భద్రాచలంలోని స్థానిక అంబేద్కర్లోని గోదావరి లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో జెఏసి కన్వీనర్ కుప్పాల నాగరాజు గారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా తీరని సమస్యగా ఉన్నటువంటి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ సమస్యలు, హెల్త్ కార్డుల సమస్యలు, అందరూ కలిసి పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని అదే విధంగా రాష్ట్రంలోని అన్ని జర్నలిస్ట్ యూనియన్లు జర్నలిస్టుల సమస్యల పోరాటానికి ఒక జెఏసిగా ఏర్పడటం అత్యంత శుభ సూచకమని కాబట్టి ప్రతి ఒక్క జర్నలిస్టు రిలే నిరాహార దీక్షలు జరిగిన అన్ని రోజులు తమ తమ వంతు పాత్ర పోషించాలని తెలియజేసారు. మూడవ రోజు ఈ శిబిరాన్ని తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్టు అధ్యక్షులు శ్రీ తాళ్ళూరి పంచాక్షరయ్య గారు ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరికలను అంగీకరించాలని కోరారు. ఈ శిబిరంలో జెఏసి బూర్గంపహాడ్ విలేఖరులు అయినటువంటి హనుమంతరావు, శ్రీనివాస్, రమేష్, యుగంధర్ రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, నవీన్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ రోజు దీక్షా శిబిరాన్ని సీనియర్ జర్నలిస్ట్ అయిన కోనా ఆనంద్‌కుమార్ గారు, బి.వి. రమణా రెడ్డి గారు మరియు ముగింపు కార్యక్రమ విశిష్టఅతిథిగా గాంధిపదం అంతర్జాతీయ కన్వీనర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి గారు దీక్షను విరమింప జేసినారు.

## నేడు కులాంతర వివాహాలపై అవగాహన సదస్సు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (ప్రజాపాలన) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9:30 గంటలకు కులాంతర వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.యేసురత్నం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న కొంత మంది జంటలకు అక్టోబర్ 2న దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

గాంధీనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా

## గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు



జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 29, (ప్రజాపాలన) : గాంధీనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని ఠాగూర్స్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సలహాదారులుగా మంజల చింతయ్య, ఎన్.రాములుగుప్త, ఉపాధ్యక్షులుగా రాజేందర్, యం.బాలయ్య, యండి.పాషాబాయి, యేసుభక్త, ప్రధాన కార్యదర్శిగా మేకల ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శులుగా యండి.వాజీద్, మీసాల సత్యనారాయణ, అజ్జ నర్సింహ, కోశాధికారిగా బిర్జుసింగ్, ఉప కోశాధికారిగా తుమ్మ శ్రీనివాస్, యూత్ కో-ఆర్డినేటర్‌గా జల్దా లక్ష్మీనాథ్, ఉప కో-ఆర్డినేటర్‌గా యండి.అక్బర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాష్ ముదిరాజ్, మంజల తిమ్మయ్య, గద్దం విజయ్‌కుమార్, కల్చరల్ సెక్రటరీగా తుమ్మ నవీన్‌కుమార్, ఉప కల్చరల్ సెక్రటరీగా లక్ష్మణ్‌యాదవ్, స్పోర్ట్స్ కార్యదర్శిగా ఆంజనేయులుతో పాటు మహిళా సభ్యులు, 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారం చేయించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. అందరి సహాయ సహకారాలతో బస్తీని అభివృద్ధి పరుస్తామన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన బస్తీ వాసులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టుదలతో విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరచాలి



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (ప్రజాపాలన) :పట్టుదలతో విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరచాలని ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ (బ్యాంక్ ) మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.సుబ్బయ్య అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ చివరి బస్టాప్‌లోని ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్‌లో 10వ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభకు ఆయన హాజరై 10వ తరగతి, ఇంటర్‌లో 90 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యారులు ఎ.శ్యామల, అఖిల్‌సాయికుమార్, కె.అశ్రేయ, పి.శృతి, కె.నమ్రీత, ఎం.లిఖిత, సి.హెచ్.గాయత్రి, ఆర్.నితిన్, ఆర్.సుప్రజ, టి.లలితలకు ప్రశంస పత్రాలు అందించి ఒక్కొక్కరికి రూ.10 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్న ప్రాంతానికి పేరు తీసుకరావాలన్నారు. 10వ తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బ్యాంక్ తరుపున ప్రతి యేడు అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మచ్చ మురళీకృష్ణ, సిబ్బంది శ్రీకాంత్, శ్రీనాథ్, రమేష్, గీతాంజలి, సంపత్, శివగోపాలకృష్ణ, స్థానిక నాయకులు, ఖాతాదారులు పార్థి ప్రకాష్‌గుప్త, భిక్షపతిచారి, రాంచందర్, విఠల్‌రావు, కూర పరశురాం, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధి హమీద్ పటేల్ లక్ష్యం

శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్ : కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షెక్ హమీద్ పటేల్ న్యూ పి జె ఆర్ నగరిలో మీనాక్షి టవర్ నుండి సైబారాహిల్స్ వరకు 2 కొట్ల విలువగల వైట్ సీసీ రోడ్ల పనులను పరిశీలించినారు. ఈ సందర్భముగా ఏ ఈ శ్రీనివాస్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించాలి హమీద్ పటేల్ పిలుపు

శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్ : కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ లో కార్పొరేటర్ షెక్ హమీద్ పటేల్ అద్వర్యములో వార్డ్ మెంబరు గౌరి కాలనీ డ్రయినేజీ పనులను దగర ఉండి చేయించినారు దీనికి కాలనీవాసులు సంతోషించినారు. ఎందుకంటే అది చాలా రొజుల నుంచి ఉన్న సమస్య కాబట్టి కాలనీ వాసులు %ర్పష్ట్రష్%% అదికారులకు, సిబందికి ,హమీద్ పటేల్ కు దన్యవాదములు తెలిపినారు.